క్లుప్తంగా

వైఎస్సార్ బీమా నగదు అందజేత



బీమా సొమ్మును అందిస్తున్న అమ్మిరెడ్డి

యద్దనపూడి: మండలంలోని జాగర్లమూడి గ్రామానికి చెందిన గణపవరపు శ్రీనివాస రావు (45) అనే వ్యక్తి గుండెపోటుతో బుధ వారం మృతిచెందాడు. దీంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు నగ దును మృతుని భార్య వేణుకు బాపట్ల పార్ల మెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి అందజేశారు. మిగతా మెత్తం నగదును ప్రభుత్వం నామిని బ్యాంకు ఖాతాకు త్వరలో జమ చేస్తామన్నారు. సర్పంచ్ తమ్మలూరి ఎమేలమ్మ, పంచాయతీ కార్యదర్శి శరత్‌కు మర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

5న మండల సర్వసభ్య సమావేశం

కారంచేడు: ఈనెల 5న కారంచేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. ఎం పీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన జరిగే సమావేశానికి అంతా హాజరు కావాలని కోరారు.

పన్ను వసూళ్లలో అలసత్వం వద్దు

కారంచేడు: గ్రామాల్లో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న భూమి శిస్తు వసూళ్ళను ముమ్మరంగా చేపట్టాలని తహసీల్దారు ఎస్. వెంకటరత్నం అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కారంచేడు రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌ఓల సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామానికి చెందిన వీఆర్‌ఓలు తమ పరిధిలో వాటర్ ట్యాక్స్‌లను పరిశీలించి వాటిని వసూలు చేయాలన్నారు. అలాగే జగనన్న లేఅవుట్ లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు 250 పొజిషన్ సర్టిఫికెట్ల జారీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

'నీరుకట్టు'పాత్ర మరువలేనిది



స్వర్ణలో వెంకయ్య విగ్రహావిష్కరణలో ఎంపీపీ వాసుబాబు

స్వర్ణ (కారంచేడు): మండలంలోని స్వర్ణ గ్రామ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న నీరుకట్టు వెంకయ్య పాత్రను మరువలేమని ఎంపీపీ నీరు కట్టు వాసుబాబు అన్నారు. బుధవారం గ్రామా నికి చెందిన నీరుకట్టు వెంకయ్య విగ్రహావిష్కర ణలో మాట్లాడారు. శ్రీవెంకటేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధిలో ఆయన అందించిన సేవలు మరిచి పోలేనివన్నారు. ఆయన భార్య లలిత, కుమా రులు మల్లిఖార్జునరావు, చిట్టిబాబు, కుమార్తెలు సుకన్య, శ్రీలక్ష్మిలతో పాటు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డీఎస్పీగా ప్రసాదరావు బాధ్యతలు



డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్.ప్రసాదరావు

చీరాల: చీరాల డీఎస్పీగా ఎస్. ప్రసాదరావు బుధవారం కొత్తపేటలోని డీఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా పోలీస్ ట్రైనింగ్ కాలేజీ డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై ఆయన చీరాల వచ్చారు. ఇప్పటి వరకు చీరాలలో పనిచేసిన పి.శ్రీకాంత్ గుడివాడకు బదిలీ అయ్యారు. నూతన డీఎస్పీ మాట్లాడుతూ చీరాల, పర్చూరు నియోజకవర్గాలలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షిస్తానన్నారు.

వేసవిలో పశువులు జాగ్రత్త



కుంకలమర్రులో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హనుమంతరావు

కుంకలమర్రు (కారంచేడు): వేసవిలో వచ్చే సీజ నల్ వ్యాధులు సోకకుండా పశువుల యజమా నులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకో వాలని బాపట్ల జిల్లా పశు సంవర్ధశాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం కారంచేడు, కుంకలమర్రులో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలో అవగాహన కల్పించారు. పర్చూరు ప్రాంతీయ వైద్యశాల సహాయ సం చాలకులు డాక్టర్ మాధవి, కారంచేడు పశువై ద్యాధికారి డాక్టర్ ఆనంద్ భాగ్యరాజ్, కుంకల మర్రు డాక్టర్ చార్లెస్, గోపాలమిత్రలు, పశుపో షకులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవండి



కోటపాడులో బ్రోచర్ ఇస్తున్న కృష్ణచైతన్య

జె. పంగులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాయని ఏపీ శాప్ నెట్‌చైర్మన్, అద్దంకి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచై తన్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోట పాడులో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. సచివాలయ సిబ్బంది, వలం టీర్లతో కలిసి కృష్ణ చైతన్య ఇంటింటికీ తిరిగి సమస్య లను తెలుసుకున్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చా మని.. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేశామని తెలి పారు. జగనన్నకు అండగా నిలబడండి, మమ్మల్ని ఆశీర్వదించండని కోరారు. ఇంకా ఏవైనా సమస్య లుంటే తీరుస్తామని భరోసా ఇస్తూ కార్యక్రమం ముందుకు సాగింది. లబ్ధిదారులు పథకాలన్నీ పార దర్శకంగానే అందాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యలనుపై ప్రజలు కృష్ణచై తన్య దృష్టికి తీసుకెళ్ళారు. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి డ్రైనేజ్ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని తెలిపారు. గ్రామం మురుగు నీరు నిల్వకుం డా, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకో వాలని తెలిపారు. సమస్యలు ఎప్పటికప్పుడు సచివా లయాల దృష్టికి తీసుకెళ్ళాలను తెలిపారు. ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీల, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మం డల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసు బ్బారావు, కోటపాడు సర్పంచ్ నారాయణమ్మ, ఎం పీటీసీ సామ్రాజ్యం, మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు యర్రం గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, అజిల్, అన్ని గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవాలు



ఉప్పమాగులూరులో ప్రతిష్ఠ మహోత్సవాలు చేస్తున్న దృశ్యం



జె.పంగులూరు: భీమలింగేశ్వర స్వామి



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

బల్లికురవ: మండలంలోని ఉప్పమాగులూరులో చిడిపోతు వారి ఇలవేలుపు రేణుకాదేవి ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం ఉదయం నిర్వహిం చారు. యంత్రప్రతిష్ఠ, మహా కుంభాభిషేకం, పూర్ణాహుతి, అన్నదానం చేశారు. కమిటీ ఆధ్వ ర్యంలో అన్నదానం నిర్వహించారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

జె.పంగులూరు: మండలంలోని పంగులూరులో శ్రీ భీమలింగేశ్వర స్వామి వారి 19 వార్షికోత్సవం బుధ వారం నిర్వహించారు. మొదటి రోజు స్వామి వారికి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అఖండ స్థాపన జరిగింది. నాలుగో రోజు అన్నదానం నిర్వ హిస్తారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరా యణం వైశాఖ మాసం స్వాతి నక్షత్రం చతుర్దశి తిథి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర బుధవారం తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంట లకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహి స్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసి వేస్తారు.

గది నిర్మాణం కోసం భూమి పూజ



గది నిర్మాణం కోసం భూమి పూజ చేస్తున్న దాత సీతామహాలక్ష్మి

వేటపాలెం: రామన్నపేట పంచాయతీ శివారులో పంట పొలాల్లో వేంచేసి యున్న కనక నాగవర పమ్మ దేవస్థానం ప్రాంగణలో అర్చకుల కోసం గది నిర్మాణం కోసం బుధవారం భూమి పూజ చేశారు. ఆలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ కుమార్ మాట్లాడుతూ వేట పాలెం గ్రామానికి చెందిన మద్దులూరి సీతామహా లక్ష్మి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయంలో నూతనం గా గది నిర్మించడం జరుగుతుందని తెలిపారు. బండ్ల వెంకటేశ్వర్లు, కంచి సాంబిరెడ్డి, భానుమూ ర్తి పాల్గొన్నారు.

14న పూర్వ విద్యార్థుల సమావేశం

అద్దంకి: కట్టా రామకోటేశ్వరరావు డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈ నెల 14న పూర్వ సమావే శాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు చదు వుకున్న వారంతా తప్పనిసరిగా హాజరై సమావే శాన్ని జయప్రదం చేయాలని కోరారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

అద్దంకి: సంతమాగులూరు గ్రంథాలయంలో ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబి రాన్ని నిర్వహిసున్నట్లు గ్రంథపాలకుడు భాస్కర రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చద వడం మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు కథలు వినిపించడం , 8.30 గంటలకు పుస్తకాలు చదవడం, 10 గం టలకు విరామ రివ్యూ, 10.30 గంటలకు కథలు చెప్పడం, 11 గంటలకు స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయిం గ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, డ్యాన్స్, డ్రామా, బొమ్మలు చేయడం కార్యక్రమాలను నిర్వ హిస్తామని చెప్పారు.

చినగంజాంలో క్రికెట్ పోటీలు



చినగంజాంలో మినీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎంపీపీ అంకమరెడ్డి

చినగంజాం: మండల కేంద్రమైన చినగంజాం ఉన్నత పాఠశాల ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి టెన్నిస్‌బాల్ మినీ క్రికెట్ టోర్నమెం ట్‌ను ఎంపీపీ కోమట్ల అంకమరెడ్డి బుధవారం జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్స్‌లో ప్రారంభించారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో కరెంటు కష్టాలు



పంగులూరు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేస్తున్న అధికారులు (ఫైల్)

జె.పంగులూరు: అధికారుల నిర్లక్ష్యంతో మండ లంలో కరెంటు వినియోగ దారులు తీవ్ర ఇబ్బం దులు గురౌతున్నారు. కరెంటు సరఫరా ఏమైన అంతరాయం ఏర్పడితే, వెంటనే సరిచేసి కరెంటు ఇచ్చే నాథుడే లేడు. రాత్రి సమయాల్లో కరెంటు పోతే ఇక అంతే పట్టించుకునే వారే లేరు. సమస్య చిన్నదైన గంటలు కొద్ది కరెంటు రాదు. గత 10 రోజుల నుంచి మండలంలో కరెంటు కష్టాలు ఎక్కువయ్యాయి. చర్యలు తీసుకోవాలని విని యోగ దారులు కోరుతున్నారు.

ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి



మేదరమెట్లలో రికార్డులను పరిశీలిస్తున్న సీఐ ఉమేష్

మేదరమెట్ల: జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టామని అద్దంకి రూరల్ సర్కిల్ సీఐ ఆర్ ఉమేష్ అన్నారు. మేదరమెట్ల పోలీసు స్టేషన్ వద్ద గల రూరల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం బాధ్య తలను చేపట్టారు. మద్యం సేవించి వాహనాలను నడపడం, అతివేగం గా రాంగ్‌రూట్‌లో వాహనాలు నడ పడం నేరమన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపు తామని హెచ్చరించారు. మేదరమె ట్ల, కొరిశపాడు, జె.పంగులూరు ఎస్‌ఐలు నాగశివారెడ్డి, జీవీ చౌదరి, తిరుపతిరావు ఉన్నారు.

మహిళకు పింఛన్ పంపిణీ



మార్తమ్మకు పింఛన్ అందిస్తున్న కౌశల్య

చినగంజాం: ఇంకొల్లు మండలం కొణికి కట్టావారి పాలెంలో నివాసం ఉంటున్న కూరాకుల మార్తమ్మ అనారోగ్య కారణాలతో ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో గత నెల రోజులగా చికిత్స పొందు తోంది. ఈక్రమంలో మే నెలలో ఇవ్వాల్సిన పిం ఛన్ సమయంలో ఆమె ఇంటి వద్ద లేకపోవడంతో గ్రామ వలంటీర్ కట్టా కౌశల్య బుధవారం రిమ్స్‌కు వెళ్ళి పింఛన్ అందించారు.

సమీకృత వ్యవసాయంతో లాభాలు



మాట్లాడుతున్న ఏపీఎం

బల్లికురవ: రైతులు వ్యవసాయంలో ఆధునికి పద్ధ తుల్లో సమీకృత వ్యవసాయం చేపట్టి లాభాలు పొందాలని ఎఫ్‌పీవో ఏపీఎం రామకృష్ణ వెల్లడిం చారు. బుధవారం స్థానిక ఎఫ్‌పీవో కార్యాలయం లో డైరెక్టర్లు, రైతు సంఘ నేతలకు సమీకృత వ్యవ సాయంపై శిక్షణ సమావేశం నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఐదు నుంచి పది వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల కల్పనతో ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఏపీఎం సురేంద్రబాబు, సీసీ ప్రమీల, ఎఫ్‌పీవో అధ్యక్షుడు పూర్ణచంద్రరావు ఫార్మర్ మిత్ర దమ్ము అంజయ్య పాల్గొన్నారు.

రోటా వ్యాక్సిన్‌తో డయేరియాకు చెక్

అద్దంకి: రోటా వ్యాక్సిన్‌తో డయేరియా రాకుండా కాపాడుకోవచ్చని మోదేపల్లి ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు అన్నారు. బుధవారం మం డలంలోని శింగరకొండపాలెంలో నిర్వహిస్తున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళా ఆరోగ్య కార్యకర్తలు యేసమ్మ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో వైండింగ్ చోరీ

కారంచేడు: పొలాల్లో రైతుల ఉచిత కరెంట్ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను పగులగొట్టి దానిలోని కాపర్, కోర్‌లను దొంగలు అపహరించుకుపో యారు. కారంచేడు ఏఈ కె. పిచ్చియ్య తెలిపిన వివరాల మేరకు.. కారంచేడు- చీరాల రోడ్డులోని చిట్టివాద పొలాల్లో రైతుల ఉచిత కరెంట్ కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, మీటరు ఉన్నాయి. వరి సాగు అయిపోవడంతో ఇటీవల రైతులె వరూ అటువైపు వెళ్ళడం లేదు. దీంతో గమనించిన దొంగలు ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందకు దించి, దానిలోని వైండింగ్, కోర్‌ను అపహరించుకుపోయారు. గమనించిన ఆ ప్రాంత రైతులు ఏఈకి తెలియజేశారు. ఏఈ, సిబ్బంది వెళ్ళి పరిశీలించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

పాదిలిలో కుండపోత

పాదిలి: పాదిలిలో బుధవారం కుండపోతగా వర్షం కురిసింది. గత మూడు రోజుల వ్యవధిలో రెండు రోజులు వర్షం కురవడంతో పాదిలిలో ప్రధాన రహ దారితోపాటు అడ్డరోడ్డు, పెద్ద మసీదు, పాతూరులోని పలు వీధులు, నేత పాలెంలోని వీధులు జలమయమయ్యాయి. విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రీసర్వే పటిష్టంగా నిర్వహించాలి



చినగంజాంలో సర్వే నివేదికలు పరిశీలిస్తున్న జేసీ శ్రీధర్

చినగంజాం: మండలంలోని గ్రామాల పరిధిలో జరుగుతున్న జగనన్న భూహక్కు రీసర్వే కార్యక్ర మాన్ని వేగవంతంగా, పటిష్టంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ సిబ్బందిని ఆదేశిం చారు. బుధవారం చినగంజాం రెవెన్యూ కార్యాల యాన్ని సందర్శించారు. వీఆర్‌ఓలు, గ్రామ సచివా లయ సర్వేయర్ల పనితీరును పరిశీలించారు. నిర్లక్ష్యం కనిపించకుండా సమర్థవంతంగా చేయాల న్నారు. అనంతరం ఆయన కార్యాలయంలోని కొన్ని రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ పి. పార్వతి, డీటీ శ్రీకాంత్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ స్వరూ పరాణి, ఎంఈఓ గంగాధర్, హౌసింగ్ ఏఈ రాజశే ఖర్, పీఆర్ జేఈ దాసు, వీఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్లులు పాస్ చేయించండి

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం పం చాయతీ పరిధిలో జగనన్న లేఅవుట్ ల్యాండ్ లెవ లింగ్ పనులకు సంబంధించిన బిల్లులు త్వరగా పాస్ చేయించాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి జేసీ సీహెచ్ శ్రీధ ర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రమైన చినగంజాం తహసీల్దారు కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆయన కలిసి సమస్యను వివరిం చారు. ఫేజ్-11లో జిల్లాలో రూ. 11 కోట్ల నిధుల విడుదల అవసరమైన ప్రతిపాదనలు పంపామని, వచ్చిన వెంటనే చెల్లింపులు జరుగుతాయన్నారు.

భారీ వర్షం.. మిరపకు కష్టం



పోతినవారిపాలెం వద్ద మిరప పంటపై కప్పిన పరదాలపై నిలిచిన నీరు

దగ్గుబాడు (కారంచేడు): తుఫాను ప్రభావంతో మండ లంలోని దగ్గుబాడు, పోతినవారిపాలెం, నాయుడువా రిపాలెం, కేశవరప్పాడు గ్రామాల పరిధిలో బుధ వారం కుండపోత వర్షం కురిసింది. దీంతో మిరప రైతులు ఆందోళన చెందారు. ముందుగానే అప్రమత్తం గా ఉన్న రైతులు మిరప పంటపై పరదాలు కప్పుకు న్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే మొదటి, రెండు కోతలు కోశారు. కోసిన మిరప కాయలు ఎండబె ట్టుకొనే పనిలో ఉన్న రైతులకు అనుకోకుండా వస్తున్న ఈ వర్షాలతో ఇక్కట్లు తప్పలేదు. చేతికంది వచ్చిన పంటను కాపాడుకొనే ప్రయత్నంలో రాత్రి, పగలు తేడా లేకుండా వాటిని కాపాడుకొనే ప్రయత్నంలో బిజీగా గడుపుతున్నారు. కారంచేడు, ఇంకొల్లు, పర్చూరు మండలాల్లో కురిసిన ఈ వర్షాల ప్రభావం తో సుమారు 50 వేలకు పైగా ఎకరాల్లో మిరప పం టపై ప్రభావం చూపించింది. కుండపోత వర్షంతో నీరు నిలబడిపోవడంతో పంటకు తాలు ఏర్పడే ప్రమాదముందని రైతులు వాపోతున్నారు. సగానికి పైగా చెట్టుకు ఉన్న కాయలు కూడా రాలిపోవడం, తాలుకాయలుగా ఏర్పడే ప్రమాదం కూడా ఉందని రైతులు చెబుతున్నారు. వాతావరణం అనుకూలించి పంటలు చేతికందే తరుణంలో ఈ అకాల వర్షాలతో నష్టపోవాల్సి వస్తుందేమోనని వారు భయపడతున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై నిరసన



నిరసన తెలియజేస్తున్న ప్రజా సంఘాల నేతలు



పంగులూరులో రాస్తారోకో

అద్దంకి: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయాలన్న కేం ద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. సీపీఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొంతమంది పెట్టుబడి దారులకు లక్షల కోట్ల రూపాయల విలువ కలిగిన విశాఖ ఉక్కుని ప్రణాళిక ప్రకారం నష్టాలు బాట పట్టినట్లు చూపిస్తున్నారని మండిపడ్డారు. బడాబాబులకు ఫ్యాక్టరీని కారుచౌకగా అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు. మన్నం త్రిమూ ర్తులు, రావుపల్లి వెంకట్రావు, పి. పవన్‌కుమార్, ఎస్. సుధాకర్‌రావు, రావుపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జె.పంగులూరు: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం పంగు లూరులో రాస్తారోకో నిర్వహించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో నిర్వహించినట్లు సీపీఎం నాయకులు రాయిని వినోద్‌బాబు అన్నారు. సీఐ టీయూ నాయకుడు మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రా నికి కల్పతరువు లాంటి విశాఖ ఉక్కును కేంద్రంలో ఉన్న మోదీ.. ప్రయివేటు పరం చేస్తున్నారని.. దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తల్లపనేని రామా రావు పాల్గొన్నారు.

చీరాల రూరల్: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, ఎందరో త్యాగ ధనుల ఫలితంగా ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంటును కాపాడుకుంటామని, కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్ మజుం దార్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కమిటీ ఆధ్వ ర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ చర్యల వలన ఎన్నో వేల కుటుంబాలు రోడ్డుపాల వుతాయని చెప్పారు. వసంతరావు, ఎం. బాబు రావు, కొండయ్య, సీపీఐ నాయకులు ఎం. వెంక ట్రావు, జి. శ్రీనివాసరావు, కె. జనార్దనరావు, శివరాం ప్రసాద్, సయ్యద్ అలీం, డి. నారపరెడ్డి, అయ్యప్ప రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లు

చీరాల: చంద్రబాబు, లోకేష్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లు అని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. లోకేష్ ఎమ్మిగనూ రులో అన్నీ అబద్ధాలే చెప్పారన్నారు. 2017లో జరి గిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆనాటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చేనేతపై జీఎస్టీ వద్దని చెప్పారని ఆయన చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవాస్తవాలు మాట్లాడి ప్రజలు మోసం చేయవద్దని హితవు పలికారు.

భక్తి శ్రద్ధలతో రక్షణ ఉజ్జీవ సభలు

చీరాల రూరల్: స్థానిక ఉజిలిపేట కారంచేడు రోడ్డులోని ఎబినేజర్ ప్రార్థనా మందిరం ఆధ్వర్యం లో నాలుగు రోజులు పాటు నిర్వహించే రక్షణ ఉజ్జీవ సభలు బుధవారం రెండో రోజు భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రభువైన ఏసు క్రీస్తును రక్షణ కర్తగా అంగీకరించి రక్షణ పొందుకో వాలని పాస్టర్లు సూచించారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ తగదు

మార్కాపురం: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ యత్నాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం స్థానిక ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. రఫీ మాట్లాడుతూ.. ఎంతో మంది ప్రాణ త్యాగాలు, వేలాది మంది పోరాటం ఫలితంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటైందన్నారు. అలాంటి పరిశ్రమను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాద న్నారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయిం చడం మానేసి నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నిందని ఆరోపించారు. అదే విధంగా ప్రజలపై ధరల భారం మోపిందని విమ ర్శించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్య దర్శి సోమయ్య, నాయకులు రూబెన్, బాల శేషయ్య, రాములు, ప్రకాశం, తిరుపాలు, పుల్లయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.